# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

08 బుధవారం, మే 2024 పేజీలు: 08


## నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలికిరి రాక



పీలేరు మేజర్‌న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం సాయంత్రం పీలేరు నియోజకవర్గం లోని కలికిరికి రానున్నారు. రాజంపేట సెగ్మెంట్ బిజెపి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలు బరిలో దిగారు. ఎన్డీఏ కూటమి లో ఉన్న వీరిద్దరు గెలుపు కోసం నరేంద్ర మోదీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందే పలువురు జాతీయ రాష్ట్ర నాయకులు రానున్నారు కానీ విని ఎరుగని రీతిలో భారీ సన్నాహాలను గత నాలుగు రోజులుగా కిరణ్ కుమార్ రెడ్డి కిషోర్ కుమార్ రెడ్డిలు చేస్తున్నారు రాజంపేట సెగ్మెంట్లోని రాజంపేట కోడూరు రాయచోటి తంబళ్లపల్లి మదనపల్లి పుంగనూరు పీలేరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విశేష జనహ జనవాహినితో తరలివస్తున్నారు సుమారు నాలుగు లక్షల మంది హాజరు కానున్నారు. ప్రధాని మోదీ పది సంవత్సరాలుగా ఉన్నారు కలికిరి అభ్యర్థులు గెలుపు కోసం రావడం ఇదే మొదటిసారి ఆయన భద్రత కోసం నాలుగు రోజులుగా కలికిరి మండలాన్ని భద్రత వలయంగా చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం

**తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం**



సిద్ధవటం, మేజర్‌న్యూస్: మండలంలోని ముమ్మడిగుంటపల్లి గ్రామపంచాయతీలో రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పల్లె పల్లెకు తిరిగి మహిళ ఇచ్చే హారతులు అందుకున్నారు. ఈ సందర్భంగా బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేసిన అరాచక అక్రమాల వల్ల పల్లె ప్రాంతాల లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని రాబోయే ఎలక్షన్లలో ఎన్డీఏ కూటమి అధికారంలో వచ్చిన వెంటనే ప్రతి పల్లెకు త్రాగునీరు రోడ్లు వసతి కల్పిస్తామని వారన్నారు మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరగబోయే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యంకు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి పార్లమెంటరీ బీసీ నాయకులు రాజశేఖర్ యాదవ్, రాజంపేట నియోజక వర్గ యువ నాయకులు దారపునేని రాజేష్‌నాయుడు (రాజా) తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కాడే చెంచయ్య నాయు డు, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, శీను యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, కొండవీటి సింహం, అయ్యప్ప నాయుడు, నాగభూషణం నాయుడు, మహేష్ నాయుడు, హరి, సుబ్బరాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జేసీ రెడ్డి ప్రచారంతో

## పసుపుమయమైన పల్లెలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం వేపూరు కోట పంచాయతీ, తంబళ్లపల్లి మండలం కన్నెమడుగు పంచాయతీలో మంగళవారం ఎన్‌డిఏ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి గెలుపు కోసం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కదం తొక్కారు. ఈ సందర్భంగా అడుగడుగున జయ చంద్రారెడ్డికి మహిళలు కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్ల ఉచితం, ప్రతి మహిళకు నెలకు 1500, తల్లికి వందనం లో ప్రతి బిడ్డకు ఏడాదికి 15000, 10 లక్షల వడ్డీ లేని రుణాలు, మెగా డీఎస్సీ, నిరుద్యోగులకు 3000 భృతి, రైతుకు 20 వేల పెట్టుబడి సాయం, బీసీ రక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కార్పొరేషన్ల కొనసాగింపుతో వారికి రుణ సౌకర్యంతో పాటు చేతివృత్తుల వారికి పరికరాలు అందివ్వడం, ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు భర్తీ తోపాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. తంబళ్లపల్లెకు హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించి హార్టికల్చర్, సిరికల్చర్ పంటలను ప్రోత్సహించి వారికి సబ్సిడీతో పరికరాలు అందజేస్తామన్నారు. తంబళ్లపల్లెలో పరిశ్రమల ఏర్పాటుతో పాటు ప్రతి ఒక్కరికి జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా ఎంచుకున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే అభివృద్ధి చేసింది శూన్యమని తంబళ్లపల్లెను అన్ని రకాలుగా నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లెను అభివృద్ధి చేయకపోగా దౌర్జన్యాలు, అరాచకాలు, నిరుపేదల భూముల ఆక్రమణ, మైనింగ్, ఇసుక, మద్యం మాఫియాతో అడ్డగోలుగా దోచుకున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లెలో ఆ శాంతి నెలకొని ప్రజలు భయభ్రాంతులతో బతికే స్థితికి దిగదార్చారని ప్రశాంతమైన తంబళ్లపల్లె నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవనంతోపాటు అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను సైకిల్ గుర్తుపై రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున, మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధ, రెడ్డప్పరెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కురబల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తా

**- న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**- ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : కురబల అభ్యున్నతికి తన సంపూర్ణ సహకారం అందిస్తామని టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక అయోధ్య నగర్ నందు గల శ్రీరామ కళ్యాణ మండపంలో కురబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లే రెడ్డి ప్రసాద్,బెల్లే హారతిల ఆధ్వర్యంలో కురబ కుల ఆత్మీయ సదస్సు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన షాజహాన్ బాషాకు గజపూలమాలను క్రెన్ సహాయంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సదస్సు టిడిపి శ్రేణుల్లో జోష్ నింపింది.ఈ కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి సీనియర్ నాయకులు రాచకొండ బాబు రెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్, తెలుగు యువత పార్లమెంటు అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడుతోపాటు పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ షాజహాన్ బాషా రాకతో 1983 నాటి టిడిపి పరిస్థితి నియోజకవర్గంలో నెలకొందని పేర్కొన్నారు. ప్రజలు పిలిచిన వెంటనే పలికే వ్యక్తి షాజహాన్ బాషా అని కొనియాడారు.ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాను సైకిల్ గుర్తు పైన,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి పువ్వు గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.వెనుక బడిన వర్గాల అభివృద్ధి చెందాలంటే అది కేవలం ఎన్డిఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. కురబ కులం ఐక్యతను చాటుతూ కూటమి అభ్యర్థులను గెలిపిస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ కురబ కులం సమగ్ర అభివృద్ధికి,వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని ప్రకటించారు.రాజకీయంగా,సామజికంగా,విద్యాపరంగా అన్ని విధాల కురబలు అభివృద్ధి చెందడానికి తోడ్పాటు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కురబ సామాజిక వర్గం కుటుంబ సభ్యులు,కప్పల శ్రీరాములు, వెంకటరమణ,ఆర్.కే.శ్రీనివాసులు,మేస్త్రి చంద్ర,సహదేవ,మురళీ,నాగభూషణం,మార్పూరి వరుణ్,మోడెం శివ కుమార్,అరుణ్,ప్రణయ్,పవన్ ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమికి పట్టం కట్టండి

**టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి**



వ్రులివెందుల, మేజర్‌న్యూస్: మనభూమి పైన జగన్ ఫోటో ఏంటి మన భూములు లాక్కునే ఈ చట్టాన్ని టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు భూ యజమానులకు చాలా ప్రమాదకరమైన చట్టమని వైకాపా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావడం చాలా ప్రమాదకరమ్నారు. ఈ చట్టాన్ని టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తుందని పేర్కొన్నారు. ఈ రాక్షస పాలన అంతమొందించాలంటే ఓటర్లంతా ఏకమై ఈ నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో సుస్థిర పాలన అందించాలంటే ఒక టిడిపితోనే సాధ్యమవుతుందని రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నా ఓటర్లంతా సహృదయంతో పార్టీని గెలిపించాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో మన భవిష్య త్తుకు బంగారు బాటలు వేసే బాబుని మళ్ళీ తెచ్చుకుందాం అని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నినదిస్తున్నారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేయండి



వీరబల్లి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా రాజంపేట నియో జకవర్గం వీరబల్లి మండలంలోని వీరబల్లి గ్రామంలో మంగళవారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సువాగసి ప్రసాద్‌బాబు ఇంటింటిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి శ్రేణులు వీరబల్లి సమీపంలో టిడిపి శ్రేణులు బైక్ ర్యాలీతో స్వాగతం సుగవాసి ప్రసాద్ బాబుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు తెరదించండి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజంపేట ఎన్డీఏ ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కమలం గుర్తు పై సైకిల్ గుర్తుపైఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను రాష్ట్రంలో ప్రతి కుటుం బం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్ద ఎత్తున మహిళ లు మంగళ హారతులతో స్వాగతం పలికి పూల మాలలు వేసి, పూలు చల్లి బాణసంచాలు పేల్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి సురేంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, మట్లి సర్పంచ్ నాగార్జున చారి, సీనియర్ నాయకులు అమరేశ్వర రాజు, మహేశ్వర రాజు, హరిప్రసాద్ రాజు, ఎల్.జీ. రమేష్‌రాజు, సురేందర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, ఆంజనేయులు రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ రాజు,ఎన్ఆర్ఐ చాన్ బాషా, గుడెనాగార్జున, కల్లూరు రామ్మోహన్‌రెడ్డి, బూసయ్య నాయుడు, దుర్గ ఆంజనేయులు, అధికార ప్రతినిధి రామచంద్ర, చలపతి నాయుడు, బీసీ నాయకులు గంగయ్య, నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, సుగవాసి అభిమానులు పాల్గొన్నారు.

# 20 కుటుంబాలను ఎన్డీఏ కూటమిలోకి ఆహ్వానించిన దేవగుడి నారాయణరెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ఎన్డీఏ కూటమిలోకి 20 కుటుం బాలను కండువా కప్పి మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆహ్వానించారు మంగళవారం నియోజవర్గంలోని మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామంలో యనమల ప్రతాప్ రెడ్డితో పాటు వారి అనుచరులకు 20 కుటుం బాల వారికి కండువా కప్పి కూటమిలోకి ఆహ్వానించిన ఎక్స్ ఎమ్మెల్సీ దేవ గుడి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్ని కల్లో కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా కుమారుడు భూపేష్ సుబ్బ రామిరెడ్డికి సైకిల్ గుర్తుకు, జమ్మలమడుగు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సోదరుడు ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రముతో పాటు నియోజవర్గం ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ఆదినారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా భూపేష్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

# వైసిపిలో పలువురు చేరిక

గాలివీడు, మేజర్ న్యూస్ మండలంలోని గోరాన్ చెరువు గ్రామం బండి వాండ్ల పల్లెకు చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు.గాలి వీడు మండల కేంద్రంలో లో జరిగిన కార్యక్రమంలో వారికి వైకాపా మండల కన్వీనర్ యదు భూషణ్ రెడ్డి,స్థానిక గోరాన్ చెరువు గ్రామ వైసిపి నాయకుల సమక్షంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసిపి విజయానికి కృషిచేయాలని కోరారు.పార్టీలో చేరిన వారితో బండి వెంకట రమణా రెడ్డి,జనార్ధన్ రెడ్డి,ఇరగం రెడ్డి తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మునిసిపాలిటీ పరిధిలోని 6వవార్డు డ్రైవర్ కొట్టాలు, వైఎంఆర్ కాలనీ ప్రాంతాల నందు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం అవుతుంది....టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మునిసిపాలిటీ పరిధిలోని 6వవార్డు డ్రైవర్ కొట్టాలు, వైఎంఆర్ కాలనీ ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం సైకిల్ గుర్తు కు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు మాజీ కౌన్సిలర్ ఎర్రన్న రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి తాటిశ్రీనివాస్ యాదవ్ రవి రమేష్ రామాంజనేయులు రమణ రమణ దిలీప్ రాముడు వెంకటేష్ ఓబులేసు కమాల్ బాషా ఇమామ్ హుస్సేన్ పుల్లయ్య శివ సాయిశ్రీకాంత్ గోపినాధ్ సత్యారెడ్డి గురుప్రసాద్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వానికే మా మద్దతు

### జాతీయ మాలమహానాడు




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సోమవారం జరగనున్న ఎన్నికల లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు మరోమారు వైసిపి అభ్యర్థులు ఎమ్మెల్యే, ఎంపిలకు ఓట్లు వేసి మరొక సారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ప్రజలకు ఉందని, రాష్ట్రానికి మరోమారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు బీసీ ప్రజలు ప్రశాం తంగా బ్రతకాలాంటే వైసిపి ప్రభుత్వం రావాలి అని జాతీయ మాల మహా నాడు జాతీయ ప్రెసిడెంట్ గోసా మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సొంత ప్రయోజనాల కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, నాణ్యమైన విద్య, వైద్యం, మంచినీరు అందించిన ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డిని ప్రజలు విస్మరించి, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేస్తే, ఇటు రాష్ట్రం అటు దేశం అధోగతి పాలవుతాయని అన్నారు.ఈ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉండే దళితులు, ముస్లింలు ఏకపక్షముగా వైసిపికి మద్దతు తెలియ జేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓడించి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న, జిల్లా అధ్యక్షుడు తప్పెట లాజర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యన్.డి.ఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

### బిజెపి నాయకురాలు చదిపిరాళ్ళ అరుణమ్మ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు నియో జకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే యన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వేపరాల గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణమ్మ మాట్లాడుతూ దేవగుడి ట్రస్ట్ ద్వారా మహిళలందరికి ఉచిత గ్యాస్ ఉచిత కుట్టుమెషిన్‌లు పంపిణీ చేయడం జరిగిందని, 111 మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని నియోజక వర్గంలో అత్యధికంగా చేనేత కార్మికులు ఉన్నారని చేనేత మగ్గం ఉన్నవారికి 200 యూనిట్స్ మరియు పవర్‌లూమ్ ఉన్నవారికి 500 యూనిట్స్ ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని, చేనేత మరియు బిసి కులాల వారికి 50 సంవత్సరాలకే పెన్షన్, యస్సి,ఎస్టీ, బిసి, మైనారిటీ కులాల వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేయించి వారికి ఆర్థిక అభివృద్ధికీ సహాయ పడతామని, వాలంటీర్స్ కీ నెలకి 10 వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే జమ్మల మడుగు అసెంబ్లీ బిజెపి అభ్యర్థి చదిపిరాళ్ళ ఆది నారాయణ రెడ్డి కమలం గుర్తుకు,కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


Format C-1
(for candidate to publish in Newspapers TV)

**Declaration about criminal cases**
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate BATHALA RAMANAIAH **son of VENKATESH Aged 49 years, resident of 8/1/239-1, Sri Ramanjaneya Nagar, TGP Colony Road, Badvel Town & Mandal, YSR District, ANDHRA PRADESH.
Name of political party : **JAI BHARATH NATIONAL PARTY**
Name of Election : A.P. PARLIAMENTARY CONSTITUENCY
*Name of Constituency: **24 – RAJAMPET PARLIAMENTARY CONSTITUENCY**
1. BATHALA RAMANAIAH (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
(A) Pending Criminal Cases:

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | Cr.No.445/ 2023 | The case was charged but not taken on file so for in P.S. | U/s.147,447,427,120(B) 506, r/w. 34 IPC and Sec.3(1)(g)(D)(r)(s) and Sec.3(2)(Va) of SC(POA) Amendment Act and the case was charged but not taken on file so for in P.S. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

| Name of the Constituency | Name of the Candidate | Pending Criminal cases | | Details about cases of Conviction for criminal offence | | |
|---|---|---|---|---|---|---|
| | | Name of court case No. & Status of the case(s) | Section of the Acyconcerned & Brief description of offence(s) | Name of the court and Date of order | Description offence(s) & Punishment imposed | Maximum punishment imposed |
| 24-RAJAMPET PARLIAMENT | BATHALA RAMANAIAH | Charge sheet not filed Investigation pending in P.S. | U/s.147,447,427, 120(B) 506, r/w. 34 IPC and Sec.3(1)(g)(D)(r)(s) and Sec.3(2)(Va) of SC(POA) Amendment Act and the case was charged but not taken on file so for in P.S. | Not Applicable | Not Applicable | Not Applicable |

**Sd/- BATHALA RAMANAIAH**
**MP CONTESTING CANDIDATE, 24-RAJAMPET MPC (AP)**

# 20 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక



రామాపురం మేజర్ న్యూస్: రాయచోటి టిడిపి అభ్యర్థి మండీ పల్లి రాం ప్రసాద్ రెడ్డి సమక్షం లో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు తిమ్మారెడ్డి ఆయన అనుచరులు మంగళవా రం టీడీపీలో చేరారు. రాయ చోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. సంబేపల్లి మండలం మెటకట్ల గ్రామంలో బహిరంగ ర్యాలీ నిర్వహిస్తున్న కార్యక్రమంలో రామా పురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు తిమ్మారెడ్డి ఆయన సోదరుడు బండారు కృష్ణయ్య ఆధ్వర్యం లో మరో 20 కుటుంబాలు మంగళవారం రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీల చేరిన వారికి ఆయన తెలుగుదేశం పార్టీ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు బీసీ. ఎస్సీ. ఎస్టీ. మైనార్టీ ప్రజలకు ఈ పథకాలు మేలు జరుగు తాయి అన్నా రు. నియోజకవర్గంలో తెలుగుదేశం. బిజెపి. జనసేన. పార్టీలపై ప్రజలు మొగ్గు చూపుతున్న సందర్భంగా. చంద్రబాబు నాయుడు వల్ల రాష్ట్రం లో పేద ప్రజలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో తాము తెలుగుదేశం పార్టీలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిచెట్టి చంద్రమౌళి. బండారు తిమ్మారెడ్డి. కృష్ణయ్య. చిట్టి రెడ్డి. రేఖం ఆంజనేయులు. రాజా. శివ. సానే కృష్ణయ్య. బాలకృష్ణ. లోకేష్. ఏనుగుల సుధాకర్. ఈశ్వ రయ్య. మూడే రాజా నాయక్ పాల్గొన్నారు.

## వ్యాపారులకు అండగా వైసీపీ ప్రభుత్వం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక వ్యాపారులకు అండగా ఉండే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలోని కొత్తపల్లె పంచా యితీలో గల పట్టాబిరామ మండి మార్కెట్లో ఎన్నికల ప్రచార కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలన లో రాష్ట్ర వ్యాప్తంగా అందిన సంక్షేమం, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, శాంతి భద్రతలు కాపాడిన విధానం చూసి 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్.అవినాష్ రెడ్డికి ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించ వలసినదిగా కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేసీ రెడ్డి ప్రచారంతో పల్లెలు పసుపుమయం



ములకలచెరువు,మేజర్ న్యూస్,మే 7: ములకలచెరువు మండలం వేపూరు కోట పంచాయతీ మరియు తంబళ్లపల్లి మండలం కన్నెమడుగు పంచాయతీలో మంగళవారం ఎన్ డి ఏ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి గెలుపు కోసం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కదం తొక్కారు. ఈ సందర్భంగా అడుగడుగున జయ చంద్రారెడ్డికి మహిళలు కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్ల ఉచితం, ప్రతి మహిళకు నెలకు 1500, తల్లికి వందనం లో ప్రతి బిడ్డకు ఏడాదికి 15000, 10 లక్షల వడ్డీ లేని రుణాలు, మెగా డీఎస్సీ, నిరుద్యోగులకు 3000 భృతి, రైతుకు 20 వేల పెట్టుబడి సాయం, బీసీ రక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కార్పొరేషన్ల కొనసాగింపుతో వారికి రుణ సౌకర్యం తో పాటు చేతివృత్తుల వారికి పరికరాలు అందివ్వడం, ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు భర్తీ తోపాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. తంబళ్లపల్లె కు హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించి హార్టికల్చర్, సిరికల్చర్ పంటలను ప్రోత్సహించి వారికి సబ్సిడీతో పరికరాలు అందజేస్తామన్నారు. తంబళ్లపల్లెలో పరిశ్రమల ఏర్పాటుతోపాటు ప్రతి ఒక్కరికి జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా ఎంచు కున్నట్లు తెలిపారు. పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె ను అభివృద్ధి చేయకపోగా దౌర్జన్యాలు, అరాచకాలు, నిరుపేదల భూముల ఆక్రమణ, మైనింగ్, ఇసుక, మద్యం మాఫియాతో అడ్డగోలుగా దోచుకున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లెలో ఆ శాంతి నెలకొని ప్రజలు భయభ్రాంతులతో బతికే స్థితికి దిగదార్చారని ప్రశాంత మైన తంబళ్లపల్లె నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవనంతోపాటు అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను సైకిల్ గుర్తుపై రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున, మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధ, రెడ్డప్పరెడ్డి,తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయాలన్నదే తన తపన

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు మంచి చేయాలన్నదే తన తపన అని, ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మదన పల్లి జిల్లా సాధన కోసం వెంటనే ఆమరణ దీక్షకు పూనుకొంటానని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అవసరమైతే పదవి త్యాగానికి సిద్ధమని స్పష్టం చేశారు.ఎంతో ఘన చరిత్ర కలిగిన మదనపల్లెకు అన్యాయం చేసిన పార్టీలకు ఓటుతోనే గుణపాఠం చెప్పండని ఓటర్లకు అయన పిలుపు నిచ్చారు. ఇప్పటికే జిల్లా చేయడానికి అన్ని అర్హతలు వున్నా అన్యాయం చేశారని ఇలాంటి వారిని ఇంటికి సాగనంపాలన్నారు. మదనపల్లి కాపాడుకోవడానికి ప్రజలు కలసి రావాలని కోరారు.ఇప్పటికె రోడ్లు, కాలువలు, ట్రాఫిక్ సమస్య, తాగునీరు, సాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కావున విజ్ఞతతో ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. ఓట్లు దండుకోవడానికి అన్యా యాల అక్రమాలకు తెరతీశారని,అలాంటి వారిని పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు సగర్వంగా తలెత్తుకొని తిరిగే విధంగా తాను అండగా ఉండి అభివృద్ధి చేయడానికి ముందుంటానని స్పష్టం చేశారు.

# ఉమ్మడి పార్టీల అభ్యర్ధులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### - రాటకొండ శ్రీనివాసులు నాయుడు పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కోళ్లబైలు -2కు చెందిన టిడిపి నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు స్పష్టం చేశారు.ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాట్లాటపల్లె రోడ్డులో శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా కోళ్లబైలు -2కు చెందిన 200 మంది శ్రీనివాసులు నాయుడు,మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీనాథ్ ల ఆధ్వర్యంలో జహా సమక్షంలో టిడిపిలో చేరగా, వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు.ఒక్క అవకాశం పేరుతో సామాన్యుల నడ్డివిరిచారన్నారు. రాష్ట్రంలో గతితప్పిన పాలన గాడిన పడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని,అది జరగాలంటే మే 13 జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన షాజహాన్ బాషా హాజరు కావడం ఆనం దంగా ఉందన్నారు. ప్రజల్లో మార్పు స్పష్టంగా కనబడుతోందని, వైకాపా ఓటమి ఖాయమన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు,కార్యకర్తలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన ఉమ్మడి పార్టీల నాయకులకు పేరుపేరునా కృత జ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, దొరస్వామి నాయుడు, యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, మోహన్‌రెడ్డి, రెడ్డి రాయల్, శ్రీరాములు నాయుడు,సురేందర్ నాయుడు, ముంబై దుర్గా, బాబు నాయుడు, మోహన్ రెడ్డి, చలపతి, సుధా కర్, ఆరు, ఉప సర్పంచ్ శ్రీనాద్, బాలచంద్ర, కిరణ్, పాల్గొన్నారు.


**FORMAT C-1**

**(For candidate to publish in Newspaper, TV)**

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs. Union of India & Anr.)

Name and Address of candidate: Doddapaneni Raja Naidu

**son of D. Chandra Sekhar Naidu aged 47 years, resident of flat no.108, green park apartments, beside nayara petrol bunk, bypass road, Rajampeta, Annamayya district, Andhra Pradesh, 516115.

Name of political party : Independent

Name of Election : A.P. LOKSABHA

Name of the Constituency : 24 – RAJAMPETA CONSTITUENCY

I, **DODDAPANENI RAJA NAIDU** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl.No. | (A) Pending criminal cases | | | |
|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and Dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offences(s) |
| 1 | 6th additional Junior Civil Judge, Guntur | 294/2018 | Under investigation | U/Sec.420,120B,467,468,R/W 34IPC Land dispute |

(B) Details about cases of conviction for criminal offences

| S.no. | Name of Court and date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**D. RAJA NAIDU**

**MP CONTESTING CANDIDATE, 24-RAJAMPETA PC(AP)**

## అవినీతి వైసీపీని అంతం చేయండి
## పుత్తా నరసింహారెడ్డి



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : అవినీతితో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ ప్రభుత్వాన్ని అంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కోరారు. మంగళవారం నందిమండలం బస్టాండులో నిర్వహించిన రోడ్డు షోలో భాగంగా ఆయన ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం పేదల భూములను కబ్జా చేసిందని, ఇసుకను అక్రమంగా తరలించి భారీగా సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారని వారికే ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా ప్రణాళిక రూపొందించార ని తెలియజేశారు. క్రిస్మస్ వస్తే క్రిస్టియన్లకు, రంజాన్ వస్తే ముస్లింలకు, సంక్రాంతి వస్తే హిందువులకు పండుగ సరుకులు ఇంటింటికి అందజేశారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నింటిని రద్దు చేశారని విమర్శించారు. అనంతరం కమలాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో తనను గెలిపిస్తే గాలేరు నగరి కాలువను పూర్తి చేస్తానని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. అంతకు ముందు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎస్పీ గంగి రెడ్డి,రె కిషోర్ రెడ్డి, డీలర్ చంద్ర, శ్రీనివాసులు రెడ్డి, ఎగువ పల్లె విశ్వనాథరెడ్డి, మైన్స్ నాగమల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## రక్తపు వాంతులు కాదు రక్తపు మడుగుల్లో నాటకాల నర్రెడ్డి బ్రదర్స్

### పూలంగల దగ్గర చర్చకు వస్తా మీరు రండి
### మాజీ మంత్రి వివేక పి.ఏ.కృష్ణారెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజు రక్తపు వాంతులు కాదు రక్తపు మడుగులో ఉన్నాడు అని అన్నాను, నర్రెడ్డి బ్రదర్స్ శివ పకాశ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలో నాటకాల బ్రదర్స్ అని నేను సిబిఐ రామ్ సింగ్, రాజశేఖర్ రెడ్డి చెప్పినట్లు వింటే నీకు మంచి జరుగుతుందని అన్నారు. దీనిపై చర్చించడానికి భగవద్గీత తీసుకొని పూలంగల్ల దగ్గరికి వస్తాను మీరు బైబిల్ తీసుకొని రండి అని వైయస్ సునీతకు మాజీ మంత్రి వివేక పి. ఏ కృష్ణారెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్రికా సమావేశాలలో రాజశేఖర్ రెడ్డి, సునీత అవాస్తవం చెప్తున్నారని రక్తపు మడుగులో ఉన్నారని. ఎవరో ఏదో చేశారని చెబితే రక్తపు వాంతులు అని చెప్పారని ఇది మంచి పద్ధతి కాదనీ చెప్పారు. రెండవ భార్యకు ఎక్కడ ఆస్తి వెళ్తుందో అని చూసిన మీరు ఇలా మాట్లాడడం మంచిది కాదు. హైదారాబాద్ లో నాదగ్గరకు సునీత, రాజశేఖర్ రెడ్డి ఇద్దరు వచ్చి కేసులో ఇతరుల పేర్లు చెప్పాలని అడిగారు గంగిరెడ్డి క్లీన్ చేశాడు.. అతను సేఫగా ఉన్నాడు. లెటర్ దాచిపెట్టలని చూశానని చెప్పారు అదే ఆపద్దమే. దాచి పెట్టమని చెప్పింది రాజశేఖర్ రెడ్డే.నువ్వే 10 ఏళ్లు అయినా ఈ కేసులో జైలుకెళ్ళడం ఖాయం అని రాజశేఖర్ రెడ్డి చెప్పారు. మనం చెప్పినట్లు కృష్ణారెడ్డి వినకపోతే నువ్వు జైలుకు వెళ్తావని సునీత తన భర్తకు చెప్పింది వాస్తవము కాదా నెలరోజుల పాటు ఢిల్లీలో సిబిఐ అధికారి రామ్ సింగ్ చిత్రహింసలు చేశారు.దస్తగిరి, రంగన్న లు మేము చెప్పినట్లు చేశారు. సేఫ్ గా ఉన్నారు. నువ్వు వింటే నువ్వు సేఫ్ అవుతావు లేదంటే ఇబ్బంది పడతావని రామ్ సింగ్ బెదిరించాడు. వైఎస్ భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డి, శంకర్ రెడ్డి ల పేర్లు చెప్పాలని హింసిం చారు.రామ్ సింగ్, సునీత మాట వినలేదని నా కొడుకు పెళ్లి క్యాన్సిల్ చేయించడానికి ప్రయత్నించారు. 30 సంవత్సరాల నుంచి వివేక దగ్గర పనిచేస్తున్నానని ఏ రోజు ఒక రూపాయి కూడా జీతం తీసుకోలేదన్నారు. వివేకాకు అల్లుడు రాజశేఖర్ రెడ్డి ప్రవర్తన నచ్చేది కాదన్నా రు. ఆస్తి కోసం రాజకీయ కోసం వారి హత్య చేయించారన్నారు .నాకు ఏమైనా జరిగితే వైఎస్ సునీత, రాజశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్ రెడ్డి లే కారణం అని అన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

### రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని భట్టు వీధిలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్ మంగళవారం పర్యటించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను పురప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా వతన్ నిసార్, అబ్బవరం గ్రామ సర్పంచ్ రవీందర్ నాయుడు, ఎద్దుల లక్ష్మి ప్రసాద్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు షేక్ నసీబ్జాన్, మహమ్మద్ అలీ, ఆకుల రమేష్ లతో కలిసి సూపర్ సిక్స్, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, పార్టీ మైనార్టీ నాయకులు బాబ్జాన్, షబ్బీర్ బాష, షకీల్, అజ్మతుల్లా బేగ్, ఖాజా, నజీముల్లా, జునేద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి చేసిన జగనన్నను మళ్ళీ ఆశీర్వదించండి

### ముడమాల ప్రభాకర్ రెడ్డి, ముడమాల బాలమునిరెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామ పంచాయతీ, ఎస్సీ కాలనీలలో మంగళవారం సాయంత్రం అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, మినరల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయనకు మహిళలు, గ్రామస్తులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు తిరిగి వైసిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ మే 13 తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధ రెండోసారి పోటీ చేస్తున్నారని ఆమెను అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని, కడప వైసిపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఒకటి ఎమ్మెల్యేకి మరొకటి ఎంపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. గ్రామంలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మంచానపడ్డ పొగడతోట బాలఅంకయ్యను, ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న నారాయణమ్మను పరామర్శించి ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులతో మాట్లాడి కొంత ఆర్థిక సహాయం చేశారు, రాష్ట్రంలో ఎన్నికలు తర్వాత జగనన్న అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్యం కోసం జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా నాలుగు రాష్ట్రాలలో ఎక్కడైనా మంచి హాస్పిటల్‌లలో వైద్యం చేయించుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం నుండి వారు ఏ విధంగా లబ్ధి పొందారో వారి మాటల్లోనే అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పొందే, అవ్వ తాతలు మా ఇంటి పెద్ద కొడుకు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు, రాష్ట్రంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి మంచి జరిగిందని పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని రాష్ట్రంలో అన్ని గవర్నమెంట్ పాఠశాలలలో సిబిఎస్ సిలబస్ ప్రవేశపెట్టినటువంటి జగనన్నకు మీరంతా అండగా నిలవాలి ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఏ విధంగా సంక్షేమం పేద ప్రజలకు వద్దకు చేరిందో చూడాలని రాబోయే ఎలక్షన్లలో తప్పకుండా మనం దరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందించి మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే నాకు ఓటు వేయండి అని చెప్పగలిగే ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి , యల్లారెడ్డి, క్రిష్ణారెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి,కల్లూరు మునెయ్య రంపాటి శ్రీనివాసులు, బాబు, ఈశ్వరయ్య , పొగడతోట మునెయ్య వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజంపేటలో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణంలో గల ప్రభుత్వ మద్యం దుకాణాలను అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో టీం నోడల్ అధికారి చంద్ర నాయ క్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని మద్యం డిపో తో పాటు ప్రభుత్వ మద్యం దుఖాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళుతున్నట్లు తెలిపారు.సూపర్ వైజర్ లు స్టాకును ప్రతి రోజు సరిచూసు కుంటూ ఉంటే షాపులో ఏలాంటి తేడాలు రావని పేర్కొన్నారు. సంభందిత రిజిస్టర్ ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి ,పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రీ, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ నమూనాలతో టిడిపి ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక పరధిలో 37 వ వార్డులోని జంగంపేట నందు బ్యాలెట్ నమూనాలతో ఓటు ఎలావేయాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతివ్యక్తి రెండు ఓట్లు వేయాల్సి వుంటుందని, బ్యాలెట్ నమూనాలో సైకిల్ గుర్తు శాసనసభకు సంబంధించి వరుస క్రమంలో మొట్ట మొదటిదని, అలాగే లోకసభకు సంబంధించిన వరుస క్రమంలో రెండవదని, మీయొక్క రెండు ఓట్లూ సైకిల్ గుర్తు పై వేసి, వేయించి శాసనసభ నుండి నంద్యాల వరదరాజులరెడ్డిని, కడప లోక్‌సభ నుండి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పట్టణ నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మలిగేలి మల్లికార్జున, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బికూనపురి రామునాయుడు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మోతి పెద్దజమ్మయ్య, మోతి గోపాల్, మోతి బాలచెన్నయ్య, ఎస్.కళ్యాణ్, బి.మధు, బయలపాటి జమ్మయ్య, ఎమ్.బాలజీబి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్ : లక్కిరెడ్డిపల్లి మండలంలోని మర్రిచెట్టు కుర్నూతల రోడ్డు మార్గంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమించడంతో 108 ద్వారా కడప రిమ్స్ కు తరలించినట్లు లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లెకు చెందిన తుమ్మల వెంకటరమణ ద్విచక్ర వాహనంలో వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. సంబేపల్లి మండలం ఎర్రగుంట్ల గ్రామం మద్దులోల్లపల్లెకి చెందిన మండెం శ్రీనివాసులు మద్దిరేవుల గ్రామం జిఎంఆర్ కాలనీ లోని అత్తారింటికి వచ్చి లక్కిరెడ్డిపల్లి కు వెళ్తుండగా ప్రమాదం జరిగి గాయాలతో లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు ఇరువురికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కొరకు కడప రివమ్స్‌కు తరలించారు.

# సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నాం

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నావని, ఇందుకోసం సమగ్ర ప్రణాళిక రూపొందించానని, ఆ ప్రకారం అభివృద్ధి చేస్తానని ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం రాజోలు ఆనకట్ట నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని, ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని, ప్రొద్దుటూరు లో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ చేస్తామని, టీడీపీ అధికారంలోకి రాగానే చంద్రబాబు చెప్పినట్లు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, కూరగాయల మార్కెట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వివరించారు. జిన్నా రోడ్డు నుంచి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు కు లింక్ రోడ్డు నిర్మాణం చేస్తామని, కులాల వారిగా కొన్ని కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, నూతన కూరగాయల మార్కెట్ నుంచి నార్త్ బైపాస్ రోడ్డు కు లింక్ రోడ్డు నిర్మాణం, వినాయక నగర్ రోడ్డు నుంచి రైల్వేస్టేషన్ కు లింక్ రోడ్డు నిర్మాణం చేస్తామని తెలిపారు. వ్యాపారసులకు స్వేచ్ఛయుత వాతా వరణం కల్పిస్తామన్నారు. జగనన్న కాలనిలో ఒక్క ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదని, ఇది చాలా దారుణమని, ప్రతి లబ్ధిదారుల వద్ద నుంచి 35 వేలు డబ్బు వసూలు చేసి దళారీల ద్వారా రాచమల్లు కొల్లగొట్టాడని, తమ ప్రభుత్వం లో ప్రజలకు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇరిగేషన్ కు సంబంధించి జగన్‌మోహన్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళ సాధికారత సాధించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణాధ్యక్షులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, నాయకులు అమల్‌రెడ్డి, జంబాపురం రామాంజనేయ రెడ్డి, తోట మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించండి



ఖాజీపేట మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మండల తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ కోరారు. మంగ్లవారం మండల పరిధిలోని తవ్వారిపల్లె గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా మండల సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ హాజర య్యారు . ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలుగుదేశం మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగ మన దశలో నడిపిస్తుందని ప్రజలందరిపై అప్పులభారం మోపిందని విమర్శించారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి దిశగా పయనించాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ 2014, 2019 సార్వ త్రిక ఎన్నికలలో రెండు సార్లు ఒడిపోయినా నిత్యం ప్రజల వెంట ఉండడం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న విషయం ప్రజలు దృష్టిలో ఉంచుకొని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి... పార్లమెంటులో ప్రజా గొంతుక అవుతా

## తెదేపా ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి

ఖాజీపేట మేజర్ న్యూస్: కడప ఎంపీగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి పార్లమెంటులో ప్రజా గొంతుకయి ప్రజా సమస్యలపై పోరాడతానని తెదేపా ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగ్లవారం ఖాజీపేట మండల ఆర్య వైశ్య నాయకులు సుంకు సత్యనారాయణ ఆహ్వానం మేరకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మేధావులు మరియు తటస్తులు ప్రస్తుత పరిస్థతుల్లో ప్రస్తుత గత 30 సంవత్సరములుగా ఒకే కుటుంబానికి చెందిన వారే ఎంపీగా ఉన్నారు. కనుక విజ్ఞతతో ఆలోచించి యువకుడు అయిన తనను గెలిపించాలని కడప పార్లమెంటు పరిధి లోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు తనను గెలిపిస్తే కడప పార్లమెంటు పరిధిలోని ప్రజల గొంతుక అయి పార్లమెంట్‌లో కడప ఉక్కు కర్మాగారం గురించి కృషి చేస్తానని మరియు ఇతర ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని



తెలిపారు. కార్యక్రమంలో ఖాజీపేట మండల ఆర్య వైశ్య నాయకులు సుంకు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇరగం రెడ్డి ప్రతాప్ రెడ్డి,ఇరగం రెడ్డి ప్రసాద్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జీ నంద్యాల వెంకట సుబ్బయ్య, ఖాజీపేట ఆదర్శ పాఠశాల మాజీ ఛైర్మన్ పూల రియాజ్ అహ్మద్,తేజ మెడికల్ ఎలిశెట్టి సుభాకర్, మిట్టా హరి రెడ్డి, కోట శివా రెడ్డి, తలసాని సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మంచి జరిగితే చంద్రబాబు ఓర్చుకోలేరు

మదనపల్లె,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు ప్రజల కు అందకుండా పాలన స్తంభింపచేయడం చంద్రబాబుకే చెల్లిందని వైయస్సార్సీపి ముఖ్య నేతలు ప్రకటించారు. మంగళవారం స్థానిక దేశాయ్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ఐదు పథకాల ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన పదివేల కోట్లు అందకుండా చంద్రబాబు వ్యవస్థలు,కోర్టులను మేనేజ్ చేసి అడ్డుకోవడం జరిగిందని ఆరోపించారు. గత నెలలోను పెన్షన్లు వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయకుండా అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు డబ్బులు లేక ఆందోళన చెందుతుంటే టిడిపి అధినేత పైశాచిక ఆనందం పొందు తున్నారని నిప్పులు చెరిగారు. ప్రజలకు అందాల్సిన పథకాలను అందకుండా అడ్డుకుంటే టిడిపి విజయం సాధిస్తుందని దురుద్దేశమే ఇందుకు కారణ మన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే వందలసార్లు బటన్ నొక్కి పేదలకు అండగా నిలిచారని, 13న జరిగే ఎన్నికలలో ప్రజలంతా ఏకతాటిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా నిస్సార్ అహమ్మదులను అఖండ మెజార్టీతో గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని చంద్రబాబు నాయుడు నేరుగా ఎదు



ర్కొనే ధైర్యం లేక నీచ రాజకీయాలు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అంశం పైన చంద్రబాబు నాయుడు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిష్పక్షపాత పాలనలో పేదల పక్షపాతిగ జగన్ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తుంటే వాటిని వ్యవస్థలు,కోర్టుల ద్వారా అడ్డుకోవడం దుర్మార్గమని ఖండించారు. ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని చంద్రబాబు కూటమిగా ఏర్పడి పథకాలు పేదల అందకుండా చేస్తున్నారని, ఇందుకు ప్రజలే గుణపాఠం చెప్పే సమయం దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, జన్నే రాజేంద్ర నాయుడు,అంబేద్కర్ చంద్ర, ఈశ్వర్ పాల్గొన్నారు.

# నిరుపేదల పక్షపాతి జగనన్నను ఆశీర్వదించండి

## వైసీపి సీనియర్ నాయకులు జన్నే రాజేంద్రనాయుడు



మదనపల్లె,మేజర్ న్యూస్ : నిరుపేదల పక్షపాతి అయిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని వైసీపీ సీనియర్ నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు పిలుపునిచ్చారు. మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల గెలుపు కోసం మంగళవారం బొమ్మన చెరువు పంచాయతీ కోటగుండ్లపల్లి, టేకుల పాళ్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర నాయుడు మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను నేరుగా తిల కించి, అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచారని కొనియాడారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను చెప్పిన సమయానికి అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని కితాబునిచ్చారు. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికి అండగా నిలిచిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకునే అవకాశం ప్రజలకు వచ్చిందన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో జన్నే రమణ, జన్నే నాగరాజు, బి.శ్రీరాములు, బి.గంగులప్ప, బి.సోమశేఖర, జే.చెన్నకృష్ణ, బి.రామకృష్ణ, బి.గోవిందు, బి.వెంకటరమణ, బి.నరసింహులు, ఎం.గణేష్,బి.గణేష్, బి.రామస్వామి పాల్గొన్నారు.

# రాయచోటి గడ్డపై టీడీపీ జెండా ఎగురవేస్తాం

గాలివీడు,మేజర్ న్యూస్ మండలంలోని నూలి వీడు తదితర గ్రామాల్లో టీడీపీ ముఖ్య నాయకులతో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి చింతంరెడ్డి వెంకట శివారెడ్డి, నూలువీడు గ్రామ మాజీ సర్పంచ్ ఫరీద్ భాష స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇల్లు ళ్ళు తిరిగి సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ అఖండ విజయం సాధించి రాయచోటి గడ్డపై టీడీపీ జెండా ఎగురవేస్తామని అన్నారు. టీడీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి వైసీపీని ఇంటికి సాగనంపాలని కోరారు. ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు



వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి ను ,ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం చూసి మీ ఓటు వెయ్యండి

## వైసిపి అభ్యర్థి రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మీరు వేసే ఓటు, అభివృద్ధికి బాట వేయనుందని ప్రొద్దుటూరు అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు పని చేసే ప్రభుత్వానికి ఓటు వేయలని ఓటర్లను కోరారు. ప్రొద్దుటూరు అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, ప్రజల కోసం మంచి చేసే అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. పేదవారి కుటుంబాలలో ఏ వ్యక్తి అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదనే ఆరోగ్యశ్రీ, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, అమ్మఒడి, విద్యాదీవెన, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత లాంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు లాంటి వాటిని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రగతికి బంగారు బాటలు వేశారని అన్నారు. రేపటి ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే జగనన్న కోరారు. ప్రొద్దుటూరు ప్రజలకు 153 కోట్లతో త్రాగునీరు సౌకర్యం కల్పించామని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి

**- టిడిపి యూనిట్ ఇన్‌చార్జిలు రామ్మూర్తి నాయుడు, బొమ్మిశెట్టి పురుషోత్తం**



మదనపల్లె, మేజర్‌న్యూస్: మార్చి 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా టిడిపి యూనిట్ ఇన్‌చార్జిలు జోరుగా ప్రచారం సాగించారు. మంగళవారం నీరుగట్టువారి పల్లె పరిధిలో యూనిట్ ఇంచార్జిలు గంగారపు రామ్మూర్తి నాయుడు,రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం,ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేసిన ఘనత కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ,రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొనియాడారు. మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు ప్రజలకు మేలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలసినల అవసరం కార్యకర్తలు, ప్రజలపై ఉందన్నారు. ముఖ్యంగా రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాలను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు,కార్యకర్తలు,అండగా ఉండాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేసి మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీలో నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

**ఆదినారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మ**



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీ గెలిపించాలని ఆదినారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మ జయరాం రెడ్డి సతీమణి సీతమ్మ ఓటర్లను అభ్యర్థించారు నియోజవర్గంలోనిమంగళవారం మైలవరం మండలం వేపరాల గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సి. ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి సి. భూపేష్ సుబ్బరామిరెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని వారి తరుపున సి. ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ జయరామిరెడ్డి, సతీమణి సీతమ్మ ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణ రెడ్డి కమలం గుర్తు పైన, కడప ఎంపి అభ్యర్థి సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి సైకిల్ గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం మండలం ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబాలు పాల్గొన్నారు.

# మార్పు కోసమే కాంగ్రెస్ పార్టీగాపోటీ



ముద్దనూరు మేజర్ న్యూస్ : మార్పుకోసమే నవ రంగు కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే గ పోటీ చేస్తున్న అని పుల్లారెడ్డి తెలిపారు , మండల కేద్రం అయినా ముద్దనూరు లో మంగళవారం ఆయన నాలుగు రోడ్ల కూడలి నుండి పాత బస్టాండ్ వరకు రోడ్‌షో నిర్వహించారు , అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారం వచ్చిన గత అయిదు సంవత్సరాలుగా మీకు కనపడకుండా ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చింది కాబట్టి మీ దగ్గరకు వచ్చి మీకు డబ్బులు ఇచ్చి మిమ్మల్ని ఆకట్టుకుంటారురాని డబ్బులు తీసుకొని బకెట గుర్తుకు ఓటువేసి తనని గెలిపించాలని కోరారు . మనకు అబ్దుల్ కలాం , పొట్టి శ్రీరాములు లాంటి నాయకులూ కావాలని , ఇలాంటి నాయకులూ ఉన్నంత వరకు మనకు అభివృద్ధి ఉండదని తెలిపారు . ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు

**FORMAT C-1**

**(For Candidate to publish in news papers, TV)**

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No : 536/2011 (public interest foundation and Ors Vs Union of India & Anr.)

Name and Address of the candidate : **RACHAMALLU SIVA PRASAD REDDY,** Door No.28/391, RAMESWARAM, PRODDATUR, YSR KADAPA DISTRICT, Pin code- 516 360 Andhra Pradesh

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of the Election : **GENERAL ELECTION -2024.**

Name of the Constituency : **132 - PRODDATUR**

| SL. No | Pending Criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and Status of the cases | Section(s) of Acts Concerned and brief description of offence(s) | Name of the court & Date (s) of order (s) | Description of offences and punishment imposed |
| 1 | Spl. Court for the Trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As for the state of A.P., | CC No. 17/2020 for Trial | U/S 341, 188 of I.P.C., On 25-05-2018 the contesting candidate along with 27 of his followers held dharna by sitting on Korrapadu Road, near Old Bus-stand, Proddatur got demolishing old; bus-stand building and two municipal shops and construction of new buildings in the same place to start Anna Canteen thereby caused obstruction for the free flow of vehicular traffic and movement general public and thereby violated the prohibitory orders under Section 30 of A.P. Police Act. | Not Applicable | Not Applicable |
| 2 | 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | FIR.No. 12/2024 Under Investigation | U/S 188 r/w 34 of I.P.C., On 05-04-2024 the contesting candidate with other persons conducted election campaign with sticker (bottu), Woman voters without prior permission from the Returning Officer, the Proddatur Assembly Constituency, violating model code of conduct of the General Election-2024. | Not Applicable | Not Applicable |
| 3 | 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | Crime No. 15/2024 Under Investigation | u/s 353, 506 of I.P.C., On 11-01-2024 the contesting candidate went to S.E.B. Police Station raised hue and cries stating that wherein the C.I., and how dare he is to file a case against his person Pullaiah, who seized liquor bottles and obstructed legitimate duties of the complainant who as discharged his duties the accused abused in filthy language. | Not Applicable | Not Applicable |
| 4 | Crime No.84/2024 of 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | Crime No.84/2024, Under Investigation. | u/s 448, 506 r/w 34 of I.P.C., On 19-02-2024 the contesting candidate along with his followers went to the house of the complainant as the part of campaign the coming elections and enter into her house, though the complainant reply her husband was not present in their house requested him to come later. But he trespass into the house and bolted the gate, the candidate warned her and her husband in the event of joining another party they may resign to YSRCP with high tone and returned with dire consequences. | Not Applicable | Not Applicable |
| 5 | 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | Crime No. 109/2024. Under Investigation | U/S 188 of I.P.C., On 19.03.2024 at 38th election ward proddatur town in which the accused A1 Palla Suresh, A2 Palla Rama Devi, 38th ward Counsilor taken election camping with out obtaining prayer permission for the authorities and there by violated the model code conduct. On that Smt.K.Hymavathi, CDPO and Flying Team-1 proddatur urban larged return compliant on 20.03.2024. A1 and A2 were served notice U/s. 41A CRPC and on 28.03.2024. A3 Sri.Rachamallu Siva Prasad Reddy is the contesting MLA candidate also served U/s.41A CRPC. | Not Applicable | Not Applicable |

# ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలి

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ సంక్షేమ పథకాలతో సస్యశ్యామలంగా సుఖ జీవనాలు గడపాలంటే తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మంగళవారం ఉదయం ఒంటిమిట్ట మండలం సీతాపురం, రాచపల్లి గ్రామాల ఇంటింటి ప్రచారంలో ఒంటిమిట్ట మండల టిడిపి ఇన్‌చార్జ్ సుగవాసి శ్రీనివాసులు గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ముందుగా ఆయనకు మండల స్థాయి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు డప్పులతో పూలమాలలతో, మహిళలు మంగళ హారతులతో ఆ గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సుగవాసి. శ్రీనివాసులు, నాయకులు గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పుర ప్రజలతో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంక్షేమ పథకాలతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉండాలంటే రైతన్నలు పాడిపంటలతో సస్యశ్యామలంగా సుఖ జీవితం గడపాలంటే గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం చూడాలంటే ఇప్పుడు ఉండే పరిస్థితుల్లో కచ్చితంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవనం సాగిస్తారన్నారు . వైసీపీ ప్రభుత్వం అధికారంలో రాష్ట్ర ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని లంచగొండితనం, దుర్మార్గాలు, అనవసరపు కేసులు, సంఘవిద్రోహక శక్తుల ప్రాబల్యం అన్ని ప్రత్యక్షంగా చవి చూశారన్నారు. కావున వాటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి మంచి నాయకుడు, న్యాయ ధర్మ పరిపాలకుడు ఎవరైతే అవసరమో వారిని ఎన్నుకోవాలన్నారు. అదేవిధంగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుగవాసి. బాలసుబ్రమణ్యం పోటీ చేస్తున్నాడని గ్రామ ప్రజలందరూ మనస్ఫూర్తిగా ఆయన్ను ఆశీర్వదించి భారీ



మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయనకు ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసునని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాడని ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కొరకు పాటుపడతారన్నారు. నియోజకవర్గం సంక్షేమ పథకాలతో ముందంజలో ఉంటుందన్నారు . నిర్వహించబోయే శాసనసభ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా రావాలన్నారు. అప్పుడే రాష్ట్రం సస్యశ్యామలంగా సంక్షేమ పథకాలతో వర్ధిల్లుతుందని కావున ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో రాజంపేట టిడిపి నాయకుడు మేడ .విజయ శేఖర్ రెడ్డి, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ నేలటూరు. మధుసూదన్ రెడ్డి, కాంట్రాక్టర్ వెంకటరమణ, మీనుగ వెంకట రమణ, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల .నరసింహారెడ్డి , అడ్వకేట్ భవనాసి. రామదాసు, రోశయ్య, సుధాకర్ రాజు, యువ నాయకుడు దిలీప్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# 9 గ్యారెంటీలతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 9 గ్యారెంటి పథకాలతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 గ్యారెంటీలతో కర్ణాటక, 6 గ్యారెంటిలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లే 9 గ్యారంటీ పథకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రూ. 2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ, ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి రూ.లక్ష, ఇళ్లు నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు ప్రతి నెల పెన్షన్, ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, 10 ఏళ్ల పాటు ప్రత్యేకహోదా అమలు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య తదితర పథకాలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు అవుతాయన్నారు. ఈ పథకాలతో పోలిస్తే వైకాపా నవరత్నాలు, టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు కొరిగావని తులసిరెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో దుష్టచతుష్టయ పార్టీలైన బిజెపి, వైకాపా, టీడీపీ, జనసేనలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు.

# స్వరాజ్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అల్లూరి



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : దేశ స్వరాజ్యం కోసం తన ప్రాణాలను అల్లూరి సీతారామరాజు త్యాగం చేశారని క్షత్రియ నాయకులు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరులో అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట యోధుడని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల దోచేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. తెల్ల దొరలను దేశం నుంచి తరిమి కొట్టడానికి తన శాయశక్తుల కృషి చేశారని తెలిపారు. చివరకు బ్రిటిష్ వారి చేతిలో అల్లూరి సీతారామరాజు ప్రాణాలు వదిలారున్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భారీ ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర ్మంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, బిజెపి జిల్లా నాయకులు కులపుత్తూరి రామసుబ్బారెడ్డి, కాపు నాయకులు తోట శ్రీనివాసులు, క్షత్రియ నాయకులు దాసరిరాజు జయప్రకాష్ నారాయణ వర్మ. సంఘరాజు రవి కుమార్ రాజు, ముప్పాల రాజశేఖర్ రాజు, బిజెపి నాయకులు ఊటుకూరు చలపతి, వాకచర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజారిటీతో కొరముట్ల శ్రీనివాసులును గెలిపిస్తాం : కొల్లం గంగిరెడ్డి



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ను 18 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామని పుల్లంపేట వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కార్యాలయం నందు కొల్లం గంగిరెడ్డి,ముప్పాల హేమన వర్మ లు ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ కూటమి గెలిచే పరిస్థితులు లేనే లేవని వైసీపీకి పట్టం కట్టే రోజులు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా మూడు పార్టీలు ఏకమైనా వైసీపీకి ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉందని అన్నారు. గతంలో ఎన్నికల వ్యవహార శైలిలో తన అన్న దివంగత నేత మాజీ డిసిసి బ్యాంకు చైర్మన్ కొల్లం బ్రహ్మానందరెడ్డి ఆశీస్సులతో తప్పక వైసిపి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఐదు మండలాలలో వైసీపీకి తిరుగులేని మెజారిటీ కోసం నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. పూర్తి స్థాయిలో వైసీపీకి రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు 15వేల నుండి 18 వేల ఓట్ల మెజారిటీతో తప్పక అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు విజయఢంకా మ్రోగించి గెలిపిస్తారని ఆయన జోష్యం చెప్పారు. ముఖ్యంగా తాను వైయస్ రాజారెడ్డి నుండి తన కుమారుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడేనని తనపై కొంత మంది వాట్సాప్‌లో ప్రచార మాధ్యమాలలో తప్పుడు సందేశాలను పంపిస్తున్నారని ఎవరు నమ్మవద్దని తానెప్పుడు వైసీపీకి వీర విధేయుడుగా ఉంటానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం ప్రచారం చేస్తూ ఉన్నామని ఆయన అన్నారు.

# వైసిపి నుండి టీడీపిలోకి 100 మంది చేరిక



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో 9 వార్డు నుండి దాదాపు 100 యువకులు వైస్సార్సీపీ నుండి టీడీపీ లోనికి టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో దపెలయేసేబు, రామిరెడ్డి పల్లె సునీల్, గండలూరు చింటూ, గండలూరు ప్రేమ్, చిరోలా రామయ్య, షేక్ ఇమామ్ బాషా, దపెల్ రాజశేఖర్, సాకే నరేష్, ముత్యాల శ్రీనివాసులు, మునిస్వామి,సునీల్ వర్మ, ప్రశాంత్ కుమార్, శ్రవణ్, చరణ్,ఈ కార్యక్రమంలో 9వార్డు నాయకులు, పగిడాలా దస్తగిరి, డప్పర్ల భాస్కర్, పగిడాలా మౌలాలి, గుడిపాటి శ్రీనివాసులు తదితరులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు

# షర్మిలమ్మ విజయం తథ్యం

## కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : కడప లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షర్మిలా రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు తథ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయన మంగళవారం పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో షర్మిలమ్మకు మద్దతుగా ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బిడ్డగా షర్మిలమ్మ పై సానుభూతి ఎక్కువగా ఉందన్నారు. తండ్రి రాజకీయాలను పునికి పుచ్చుకున్న షర్మిల రెడ్డికి జిల్లాతో పాటు పులివెందుల నియోజకవర్గ పరిధిలో విశేష సంఖ్యలో ప్రజలు మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. రాజన్న ఆశయ సాధన కోసం షర్మిలా రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఈ నెల 13వ తేదీ సోమవారం జరిగే ఎన్నికలలో షర్మిలరెడ్డి గెలుపు కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజల ఆధరాభిమానాలు చూస్తుంటే షర్మిలా రెడ్డికి సుమారు రెండు లక్షల పైనే మెజారిటీ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్ఐసి వారిచే ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



పీలేరు మేజర్‌న్యూస్: భారతీయ జీవిత బీమా సంస్థ వ్యాపార రంగంలోనే కాకుండా సేవా రంగంలో కూడా తన కంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మనందరికీ తెలుసు. దానిలోనే భాగంగా మంగళవారం పీలేరు ఎల్ఐసి శాఖ ఉద్యోగులు, ఏజెంట్లు, మిత్రులు అందరూ కలిసి వేసవి సమయంలో పీలేరులోని ముఖ్యమైన కూడలి యందు, ఆర్టీసీ బస్టాండు పంచాయతీ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రిలో 1800 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశామని బ్రాంచ్ మేనేజర్ ఏ రాధాకృష్ణ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిబ్బంది శ్రీధర్, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, గోపాల్, మల్లికార్జున, కార్యదర్శి రఘురాం, నాగేశ్వరరావు, మోషే, ఉపేంద్ర, కుమార్, మణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గెలుపుతోనే రాష్ట్రం అభివృద్ధి

## 14వ వార్డులో వైసీపీ నాయకుల విస్తృతంగా ప్రచారం

## సీఎం జగన్ బామ్మర్ది రామ్ రెడ్డి



జమ్మలమడుగ మేజర్‌న్యూస్ : వైసిపి నాయకుల గెలుపుతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది రామ్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని 14వ వార్డులోనీ అన్ని ప్రాంతాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి గత 5 సంవత్సరాల కాలంలో పేద, బడుగు, బలహీన వర్గాలు అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా డాక్టర్ సుధీర్ రెడ్డి, కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డి గెలుపు కోసం ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు తమ విలువైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చవ్వా జగదీశ్వర్ రెడ్డి, చాగలమర్రి మనోహర్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసత్య వార్తలు పై పోలీసులకు ఫిర్యాదు

**కావాలని టార్గెట్ చేయడం ఏమిటి.!**
**చట్టపరంగా చర్యలు తీసుకుంటాం..!**
**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**

రాజంపేట,మేజర్‌న్యూస్: తనపై సూర్య వాస్తవం అనే పత్రికలో వచ్చిన అసత్య కథనాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తలా తోకా లేకుండా ఎటువంటి సమాచారం లేకుండా పత్రికకు సంబంధించి సమాచారాన్ని ప్రింట్ చేయకుండానే ఇష్టం వచ్చినట్లు తనపై అసత్య ఆరోపణలతో కూడిన వార్తలు ప్రచురిస్తున్నారని, ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం వ్యక్తిగత ఏజెండాతోను లేక ఇతర ప్రయోజనాల కోసం పదేపదే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి పత్రికల వలన మొత్తం మీడియాలకే చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజా నిజాలు నిగ్గుతెల్చేందుకు పోలీసులకు ఫిర్యాదు చేశామని, కేవలం జిల్లా ట్యాబ్లెడ్ ను నాలుగు రోజులు ముందు నుండి ప్రచురిస్తూ, కావాలని ఇలా పనిగట్టుకుని వార్తలు రాయడం సబబు కాదని, అసలు ఏ పత్రిక కైనా దానికి సంబంధించిన వివరాలు, ఎడిటర్ సమాచారం, ఎక్కడ ప్రచురితమైతుందో తెలిపే వివరాలు ఉంటాయని, కానీ ఈ పత్రికకు అలాం టివి ఏమీ లేకుండానే ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే బ్లాక్మెయిల్కు పాల్పడుతూ ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, మరి ఈ ఆరోపణలకు తప్పనిసరిగా స్పందించకపోతే భవిష్యత్తులో మరింత మంది ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందుకే పోలీసులకు ఫిర్యాదు చేసి, అటుపై పరువు నష్టం దావా కూడా వేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలియజేశారు. మరి సూర్య వాస్తవం అనే పత్రికకు ఉన్న విధివిధానాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు.

## అభివృద్ధి, సంక్షేమం చూసి మీ ఓటు వెయ్యండి
## వైసిపి అభ్యర్థి రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: మీరు వేసే ఓటు, అభివృద్ధికి బాట వేయనుందని ప్రొద్దుటూరు అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు పని చేసే ప్రభుత్వానికి ఓటు వేయలని ఓటర్లను కోరారు. ప్రొద్దుటూరు అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, ప్రజల కోసం మంచి చేసే అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. పేదవారి కుటుంబాలలో ఏ వ్యక్తి అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదనే ఆరోగ్యశ్రీ, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, అమ్మఒడి, విద్యాదీవెన, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత లాంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు లాంటి వాటిని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రగతికి బంగారు బాటలు వేశారని అన్నారు. రేపటి ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే జగనన్న కోరారు. ప్రొద్దుటూరు ప్రజలకు 153 కోట్లతో త్రాగునీరు సౌకర్యం కల్పించామని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## చిట్వేలిలో సుడిగాలి పర్యటన చేస్తున్న ముక్కా వరలక్ష్మి



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉమ్మడి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కోసం ముక్కా వారి కుటుంబం చేయని ప్రయత్నం అంటూ లేదు ఆడవారు సైతం ఎండను లెక్కచేయకుండా గెలుపు సాధించి చంద్రబాబు పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ ఇవ్వాలని వారు చేసే ప్రయత్నం సఫలీకృతం కావాలని ప్రజలు ఆశిస్తున్నారు వడ్డేపల్లి దేవమాచుపల్లి పంచాయితీలో అడుగడుగునా ఘనస్వాగతాలు ప్రతి ఇంటా చల్లని పానీయాలు ఆత్మీయ పలకరింపులుతో సాగిన ప్రచారం అనుభవజ్ఞుడైన చంద్రబాబు ఎందుకు ముఖ్యమంత్రి కావాలో వివరిస్తూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు పూర్తిగా తెలియజేస్తూ ఆ పర్యటన జరిగింది పర్యటన పూర్తిగా విజయవంతమైందని నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు కేకే చౌదరి రాజు కుంట సర్పంచి గుత్తి నరసింహ పోలోపల్లి మాజీ ఎంపీటీసీ లాయర్ బాలాజీ సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు గుండాల యాదవ్ తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు బాలకృష్ణ యాదవ్ చిట్వేలి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరాజు పాల్గొన్నారుస్థానిక నాయకులు అద్భుతమైన స్వాగతంతో కార్యక్రమం ప్రారంభమైంది

## వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

ముద్దనూరు మేజర్ న్యూస్ : మండలంలోని ఉప్పలూరు గ్రామంలో యువకుడు అదృశ్యం పై కేసు నమోదు చేశామని సి ఐ దస్తగిరి తెలిపారు , సి ఐ తెలిపిన వివరం మేరకు ఈ నెల 5 వ తేదీన కనపల్లె ఉమాపతి రెడ్డి (29 ) తన సొంత గ్రామం నుండి మోటార్ సైకిల్ లో ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రానందున తన కొరకు చుట్టూ ప్రక్కల , బంధవుల ఇళ్ళ వద్ద వెతికిన కనపడక పోవడంతో తన తండ్రి గౌకనపల్లె వెంకట సుబ్బా రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం
## తెలుగుదేశం పార్టీకి ఓటు వేయండి

**తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్**



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మండల తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని తవ్వారిపల్లె గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా మండల సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలుగుదేశం మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దశలో నడిపిస్తుందని ప్రజలందరిపై అప్పులభారం మోపిందని విమర్శించారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి దిశగా పయనించాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ 2014, 2019 సార్వత్రిక ఎన్నికలలో రెండుసార్లు ఓడిపోయినా నిత్యం ప్రజల వెంట ఉండడం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న విషయం ప్రజలు దృష్టిలో ఉంచుకొని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పుట్టా సుధాకర్ యాదవ్ ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన నిర్మాణాలపై సత్వర చర్యలు చేపట్టాలి

**కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్**

కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా మంగళవారం అన్నమయ్య సర్కిల్, కృష్ణ సర్కిల్, గోకుల్ లాడ్జి రోడ్, దేవుని కడప రోడ్డు ఆల్మస్ పేటలను ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు, ఇంజనీర్ విభాగ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు ఇందులో భాగంగా అన్నమయ్య జంక్షన్ వద్ద నూతన నిర్మాణాలకు సంబంధించి ప్రొజెక్షన్స్ బయటికి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ జంక్షన్ నుండి కృష్ణ సర్కిల్ వరకు ఏర్పాటు చేస్తున్న రోడ్ నందు సేఫ్టీ మార్కింగ్స్ ఇవ్వాలని సూచించారు. డ్రైన్ పై నీరు నిలవకుండా డ్రైన్ లోకి వెళ్లేందుకు హోల్స్ ఏర్పాటు చర్యలు సత్వరమే చేపట్టాలని సూచించారు. డివైడర్ నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ పనులను వేగవంతం చేసి డివైడర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు కృష్ణా జంక్షన్ నందు కాబుల్ స్టోన్ వర్క్ పూర్తి చేసి కల్వర్ట్ నందు మాన్ హోల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు ఈసర్కిల్ నందు హైమాస్ట్ లైట్ స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలను ఇచ్చారు. కృష్ణ థియేటర్ ముందు ఉన్న డ్రైన్ వర్క్ పూర్తి చేయాలని కాంట్రాక్టర్ల కు చెప్పారు. కృష్ణ జంక్షన్ నుండి గోకుల్ లాడ్జి జంక్షన్ వరకు రోడ్డు నకు మార్కింగ్ ఇవ్వాలని ఆర్ అండ్ బి విభాగాధి కారులను ఆదేశించారు. డివైడర్ నందు ఉన్న మెటీరియల్ రిమూవ్ చేయాలని కాంట్రాక్టర్ల కు అధికారులకు సూచనలను ఇచ్చారు.దేవుని కడప రోడ్డు నందు



గల ఉర్దూ స్కూల్‌కు రోడ్ రోడ్డు ఏర్పాటు పనులను కమీషనర్ పరిశీలించారు ఫుట్ పాత్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్స్ ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ నుండి గౌస్ నగర్ వైపు ఎల్ షేప్ డ్రైన్ ఏర్పాటు పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి విభాగ అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ పనులను వెంటనే ప్రారంభించాలని చెప్పారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ నుండి గౌస్ నగర్ స్కూలు వరకు ఏర్పాటు చేస్తున్న టువంటి డ్రైన్ గ్యాప్స్ పూర్తి చేయటకు పలు విధమైన సూచనలను ఇచ్చి వెంటనే డ్రైన్ వాల్ వర్క్ అండ్ స్లాబ్ వర్క్ పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి విభాగ అధికారులను కమీషనర్ ఆదేశించారు అదేవిధంగా అల్మాస్పేట జంక్షన్ పనులను కమిషనర్ పరిశీలించారు సర్కిల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఫౌంటెన్, క్లాడింగ్ గ్రానైట్ ఏర్పాటు పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

## సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నాం

**టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి**



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నావని, ఇందుకోసం సమగ్ర ప్రణాళిక రూపొందించానని, ఆ ప్రకారం అభివృద్ధి చేస్తానని ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం రాజోలు ఆనకట్ట నిర్మాణానికి ప్రాధా న్యత ఇస్తానని, ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని, ప్రొద్దుటూరు లో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ చేస్తామని, టీడీపీ అధికారంలోకి రాగానే చంద్రబాబు చెప్పినట్లు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా మని, కూరగాయల మార్కెట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వివరించారు. జిన్నా రోడ్డు నుంచి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు కు లింక్ రోడ్డు నిర్మాణం చేస్తామని, కులాల వారిగా కొన్ని కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, నూతన కూరగాయల మార్కెట్ నుంచి నార్త్ బైపాస్ రోడ్డుకు లింక్ రోడ్డు నిర్మాణం, వినాయక నగర్ రోడ్డు నుంచి రైల్వేస్టేషన్ కు లింక్ రోడ్డు నిర్మాణం చేస్తామని తెలిపారు. వ్యాపారసులకు స్వేచ్ఛయుత వాతా వరణం కల్పిస్తామన్నారు. జగనన్న కాలనిలో ఒక్క ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదని, ఇది చాలా దారుణమని, ప్రతి లబ్ధిదారుల వద్ద నుంచి 35 వేలు డబ్బు వసూలు చేసి దళారీల ద్వారా రాచమల్లు కొల్లగొట్టాడని, తమ ప్రభుత్వం లో ప్రజలకు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇరిగేషన్ కు సంబంధించి జగన్‌మోహన్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళ సాధికారత సాధించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణాధ్యక్షులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, నాయకులు అమల్‌రెడ్డి, జంబాపురం రామాంజనేయ రెడ్డి, తోట మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## అద్భుత సినీ సాహిత్యం ఆచార్య ఆత్రేయ సొంతం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: అద్భుతమైన సినీ సాహిత్యం ఆచార్య ఆత్రేయ సొంతమని, సినిమాల్లో మనసుకు సంబంధించిన పాటలు ఎక్కువగా రాసినందువల్ల ఆత్రేయ మనసు కవిగా ప్రసిద్ధులని, ఆయన సామాజిక స్పృహ గల ఎన్జీవో,కప్పలు,ఎదురీత మొదలైన గొప్ప నాటకాలు- నాటికలు రాసిన సుకవి యని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు ఆత్రేయ 104వ జయంతిని మంగళవారం వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప పెన్షనర్స్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాటక రచయితగా,రంగస్థల నటుడిగా,దర్శకుడిగా,సినిమా రచయితగా బహుముఖ ప్రజ్ఞ కల్గిన ఆయన జనం గుండెల్లో పదిలమైన స్థానం సంపాదించారన్నారు. ఆయన దాదాపుగా1400 సినిమా పాటలు రాశారని,ప్రతిపాట మన మనసుని తాకి ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ఆత్రేయ తెలుగు నాటక రంగానికి చేసిన కృషి ప్రశంసనీయమని, ఆయన రాసిన నాటకాలు వందలసార్లు ప్రదర్శింపబడ్డాయని, మూగమనసులు,దీక్ష,ప్రేమనగర్, మరోచరిత్ర మొదలైనచిత్రాలు ఆయన పాటలతోనే విజయం సాధించా యన్నారు. కార్యక్రమంలో యన్. రామమూర్తి, జె.రాధాకృష్ణ, ఎన్. నాగేష్, నారాయణ, శంకరయ్య, సత్యనారాయణ ప్రసంగించారు. జిల్లా రచయితల సంఘం వారు రంగస్థల కళాకారులైన గోపాల్ రెడ్డి, గంగయ్య, మల్లయ్య,దాసరి సుధాకర్,శ్రీనివాసరాజులను ఘనంగా సత్కరించారు. రాయుడు, తిప్పలూరు ఓబులేసు,బాల ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు ఆలోచించి ఓటేయండి

### ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అభిలాష్



కలసపాడు మేజర్‌న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో కలసపాడులో నిర్వహించినటువంటి విలేకరుల సమావేశంలో ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రేపటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓ క్షణం ఆలోచించి తమ విలువైన ఓటును అభివృద్ధికి పాటుపడే నేతలను ఎన్నుకోవాలని ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ అన్నారు.రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మేం గెలిస్తే ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తాం,టీవీ ఇస్తాం, బైక్ ఇస్తాం, అంతెందుకు ప్రతి ఇంటికి నెలకు అక్షరాల లక్ష రూపాయలు పంపిణీ చేస్తాం. ఇవి రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో చేర్చే మోసపూరిత హామీలు. గత కొన్ని దశాబ్దాలకు ముందు తమిళనాడులో పార్టీలు ఎన్నికల సమయంలో ప్రతి మహిళలకు పట్టుచీర,మిక్సీ, ప్రతి బాలికకు సైకిల్ వంటి హామీలను మేనిఫెస్టోలో చేర్చాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్సిపి ప్రతి ఇంటికి సంవత్సరానికి దాదాపు ఏదో ఒక పథకం రూపంలో లక్ష రూపాయలు ముట్టచెప్పేలా 'నవరత్నాలు' పేరుతో మేనిఫెస్టో రూపొందించింది. కానీ ఇటువంటి ఉచిత హామీలతో తయారయ్యే మేనిఫెస్టోలు దేశ అభివృద్ధికి ఏమాత్రం ఉపకరిస్తాయనేది ఓటర్లు ఆలోచించాలి. అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం మరొకసారి మన ముందుకు వచ్చింది.మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల తో పాటు లోక్ సభ ఎన్నికలు కూడా మే 13 జరగబోతున్నాయి.ఈ సార్వత్రిక ఎన్నికలలో 98 కోట్లకు పైగా దేశ ప్రజలు తమ చేతిలోని ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోనున్నారు. ఇందులో సగానికి పైగా యువ ఓటర్లు ఉన్నారు. దేశ భవిష్యత్తుకు బాటలు వేసేది మన ఓటు.మన ఓటు ఒక వ్యక్తిని, పార్టీని ఓడించవచ్చు లేదా విజయ తీరాలకు చేర్చవచ్చు.ఈ క్రమంలోని ఏబీవీపీ "నేషన్ ఫస్ట్-ఓటింగ్ మస్ట్" అనే స్కీమ్‌ని తీసుకురడం జరిగింది. విద్యాదిక ప్రగతి వాదులుగా చెప్పుకునే కొందరు చేస్తున్న తప్పిదం "నోటా"కు ఓటు వేయడం. ఇదేదో గొప్ప విషయమన్నట్లు కొన్ని శక్తులు ప్రచారం చేయడం కారణంగా చాలామంది "నోటా"కు ఓటు వేయ డాన్ని గొప్పగా భావిస్తున్నారు.నిజానికి "నోటా"కు మన ఓటు వేయడం అంటే మన ఓటును వ్యర్థం చేసుకోవడమే."నోటా" కు ఓటు చేయడం వల్ల అనర్హుల గెలుపును అడ్డుకోగలమా? లేదు కదా? అలాంట ప్పుడు ఉన్నవారి లోనే మెరుగైన వారికి ఎందుకు ఓటేయకూడదు? నిరుప యోగమైన నోటాను వదిలేద్దాం.ఉన్నవారిలో మెరుగైన వారికి ఓటు వేయడం ద్వారా మన ఐదేళ్ల భవిష్యత్తు నిర్ణయించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు 100శాతం ఓటింగ్ జరిగే విధంగా క్రియాశీల పాత్ర పోషిద్దామని కోరారు.

## నాయకులు కోసం ప్రజల మధ్య విద్వేషాలు వద్దు

### బీసీహెచ్పిఎస్ వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ హితవు




మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఐదేళ్లకు ఒక్కసారి ఎన్నికల కోసం రాజకీయ పార్టీ నాయకులు,కార్యకర్తలు వారి వారి పార్టీల కోసం ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకోకూడదని స్నేహ భావంతో కలసిమెలసి అడుగెయ్యాలని బీసీహెచ్పిఎస్ వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ హితవు పలికారు. మంగళవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు వారు బీసీ నాయకులతో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ఎన్నికల మాదిరిగానే చూడాలని ఎలాంటి రాగద్వేషాలకు, విద్వేషాలకు తావు ఇవ్వకూడదని కోరారు.ప్రతి ఒక్కరూ స్నేహ భావంతో మెలగాలని కోరారు.బడుగు,బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో తాము కార్యక్రమాలు చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజలు కుల,మతాలకతీతంగా స్నేహభావంతో దేశ సమగ్రతను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామలింగయ్య,చిన్న రెడ్డెప్ప,మేకల చంద్ర, రెడ్డెప్ప, ఆర్.కె. రామకృష్ణ, రామకృష్ణ, నాగేంద్ర కుమార్, మణి, చంద్రయ్య, వెంకట్రమణ, సుదర్శన్, మణి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి టీకా, మందుల పై అవగహన



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఎంటీసీసి డా .ఏ శంకర్,డిపిసి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి యొక్క లక్షనాలు, రకాలు , మందుల అవసరం, డిబిటి, పౌస్టికాహారం,అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ గురించి వివరించారు. క్షయవ్యాధి ప్రపంచవ్యాప్తంగా ఉంది. అయితేబీ అభివృద్ధి చెందుతున్న దేశాలు క్షయ వ్యాధి భారంలో అసమానమైన వాటాను కలిగి ఉన్నాయి. కొత్త ఇన్ఫెక్షన్, క్షయవ్యాధి మరణాల యొక్క ప్రపంచ భారం 6 దేశాలతో అభివృద్ధి చెందుతున్న దేశాలు భరిస్తున్నాయని ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు మరియు హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల నుండి ఇటీవల వచ్చిన వారిలో అధిక భారం కలిగిన క్షయవ్యాధి కనిపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ ఎం. రామకృష్ణనాయుడు, ల్యాబ్ సూపర్ వైజర్ భూపతి, ఎల్ టీ ప్రసాద్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయచోటి గడ్డపై టీడీపీ జెండా ఎగురవేస్తాం



గాలివీడు,మేజర్‌న్యూస్: మండలంలోని నూలి వీడు తదితర గ్రామాల్లో టీడీపీ ముఖ్య నాయకులతో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి చింతంరెడ్డి వెంకట శివారెడ్డి, నూలువీడు గ్రామ మాజీ సర్పంచ్ ఫరీద్ భాష స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇల్లు ళ్ళు తిరిగి సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నియోజకవర్గంలో టీడీపీ అఖండ విజయం సాధించి రాయచోటి గడ్డపై టీడీపీ జెండా ఎగురవేస్తామని అన్నారు. టీడీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి వైసీపీని ఇంటికి సాగనంపాలని కోరారు. ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి ను ,ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం అల్లూరి సీతారామరాజు



బద్వేలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు మన్యం విప్లవ వీరుడు బ్రిటిష్ వారిని గడగడలాడించిన బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తించిన మన్యం ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజును నేటి యువతీ యువకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగువాడి పౌరుషాన్ని ధీరత్వాన్ని బ్రిటిష్ వారికి రుచి చూపించిన వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు గిరిజన ప్రజలతో గెరిల్లా తరహా పోరాటాన్ని బ్రిటీష్ వారిపై చేశాడు స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరిది చెరగని ముద్ర అన్నారు పాలక ప్రభుత్వాలు యువతి యువకులకు ఇచ్చిన హామీలను మరచాయన్నారు ఇక్కడ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి బతుకుతున్నారు పారిశ్రామిక అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి అవుతుంది అన్నారు కానీ ఇక్కడ ఉన్న ఉక్కు పరిశ్రమ శంకుస్థాపనకే పరిమితం అయిందన్నారు విభజన చట్టంలో పొందుపరిచినటువంటి హామీలలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు రూరల్ అధ్యక్షులు ఎం.ఓబుల్ రెడ్డి డివైఎఫ్ఐ నాయకులు ఉప్పులూరి ఆంజనేయులు,పి. సురేంద్ర,మహిళ నాయకురాల్లో మోక్షమ్మ, రాములమ్మ, కైరున్ బి, అనంతమ్మ, మస్తాన్ బి,రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులు మాధవి రెడ్డి, భూపేష్ రెడ్డిలను గెలిపించండి

### టిడిపి నేత వి.ఎస్.అమీర్ బాబు



కడప అర్బన్. మేజర్‌న్యూస్: నగరంలోని 6 వ డివిజన్ ఎంఆర్ఎఫ్ దగ్గర నుండి ఇప్పర్ల నాగేంద్ర నాయుడు,లింగాల శివ శంకర్ రెడ్డి, వరద కిరణ్ కుమార్ యాదవ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మాధవి రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి లను అఖండ మెజార్టీ గెలిపించాలని ఇంటి ఇంటింటికి తిరుగుతూ నారా చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని చెప్పి ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ చంద్ర బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరిస్తూ జనంలో ఉన్న ప్రజాదారణ చూసి కచ్చితంగా మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు బాబు ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహి ళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లాలన్నా బస్సులలో ఆర్టీసీ చార్జీల లేకుండా ఫ్రీగా ప్రయాణించ వచ్చారు నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుందని చెప్పారు వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను ఇటువంటి మరెన్నో మంచి మంచి పథకాలు అన్ని మనకు రావాలంటే మళ్ళీ తిరిగి నారా చంద్రబాబును ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని అన్నారు బాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో 6 వ డివిజన్ ఇంచార్జ్ వరద కిరణ్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వరద ఆదినారా యణ సతీమణి వరద నాగేశ్వ రమ్మ, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి, శేషయ్య నాయుడు, రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ మాస కోదండరాం, కడప నగర మహిళా ప్రధాన కార్యదర్శి వరద పార్వతి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, శరత్ యాదవ్, గౌస్ పీరు, చార్లెస్, తదితరులు పాల్గొన్నారు.